VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 218
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శుక్రవారం 9 జనవరి 2026




## సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ.

-అమరావతి,కలంకౌంటర్ :








## గుంటూరులో సరస్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారు : వైఎస్ జగన్



**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, చార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటి అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ (ఈఏసి) మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరపున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని తెలిపారు.

## కోనసీమ ప్రభల తీర్థానికి 'రాష్ట్ర పండుగ' హోదా

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్,రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి



**అమరావతి,కలంకౌంటర్ :** కోనసీమ విశిష్ట సంప్రదాయమైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కొనియాడారు. ఈ మేరకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు. 400 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రభల తీర్థానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా తెలుగువారి సంస్కృతికి, ఆచారాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని, తద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ కనుమ నాడు నిర్వహించే ఈ తీర్థం, 11 పురాతన శైవ క్షేత్రాల కలయికతో అత్యంత వైభవంగా జరుగుతుందని వివరించారు. కౌశికా నదిలో ప్రభల ఊరేగింపు వంటి అద్భుత దృశ్యాలను చూడటానికి ఏటా సుమారు 6 లక్షల మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు, కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు పొందిన ఈ ఉత్సవానికి, ఇప్పుడు రాష్ట్ర పండుగ హోదా రావడం గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఈ వారసత్వాన్ని మరింత భద్రంగా అందించేందుకు, ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.


## హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జున రావుకు ఘన వీడ్కోలు






**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా సేవలు అందించిన జస్టిస్ టి.మల్లికార్జునరావుకు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు పలికారు.జస్టిస్ మల్లికార్జున రావు ఈనెల 18న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జస్టిస్ మల్లికార్జునరావు కష్టించి పనిచేసి ఉన్నత శిఖరాలకు చేరారన్నారు.1964లో జన్మించిన జస్టిస్ మల్లిఖార్జున రావు 1988లో అమలాపురం బార్ కౌన్సిల్ సభ్యుడిగా నమోదై 6 సంవత్సరాల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారన్నారు.పేదలకు తన సేవలను అందించడంలో మల్లికార్జునరావు ఆసక్తి చూపేవారని దీంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.1994లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తిగా ఎంపికయ్యారని వివరించారు.తదుపరి 2007లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి,2015లో జిల్లా జడ్జిగా పదోన్నతి పొందారన్నారు.2022లో హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారన్నారు.హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మల్లికార్జున రావు అందించిన సేవలు శ్లాఘనీయమన్నారు.జస్టిస్ మల్లికార్జునరావు

- 2లో

VAARAHI SILKS
Threads of Luxury, Woven with love...

Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK



# త్వరలో 'గరుడ'కు శ్రీకారం

● రాష్ట్ర బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత ● పేద బ్రాహ్మణ కుటుంబాలకు గరుడ పథకంతో ఎంతో మేలు ● మృతి చెందిన పేద బ్రాహ్మణులకు రూ.10 వేల ఆర్థిక ఆయం ● బ్రాహ్మణల సంక్షమానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ● కూటమి ప్రభుత్వం రాకతో బ్రాహ్మణులకు మంచి రోజులు : మంత్రి సవిత





**అమరావతి,కలంకౌంటర్ :** త్వరలో గరుడ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైనట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గరుడ పథకం విధివిధానాలపై చర్చించారు. త్వరలో ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. గరుడు పథకం నిరుపేదలైన బ్రాహ్మణులు మృతి చెందితే రూ.10 వేల ఆర్థిక సాయం అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థికసాయంతో పేద బ్రాహ్మణ కుటుంబాలకు కష్టసమయంలో ఉపశమనం లభిస్తుందన్నారు. బ్రాహ్మణుల సంక్షమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో పేదరిక నిర్మూలనకు 2014లోనే సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. 2014-19లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ వచ్చిన తరవాత చంద్రబాబు అమలు చేసిన పథకాన్నింటినీ నిలిపేశారన్నారు. అన్ని వర్గాల మాదిరిగానే నవరత్నాల పేరిట బ్రాహ్మణులనూ నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచిరోజులు వచ్చాయన్నారు. పాత పథకాలతోపాటు కొత్త పథకాలూ అమలుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు మంత్రి వెల్లడిరచారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆదాయం లేని ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని 2014-19లో సీఎం చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో అర్చకులకు రూ.3 వేల గౌరవ వేతనంతోపాటు ధూప దీపాల కోసం మరో రూ.2 వేలు ఇచ్చేవారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అర్చకుల గౌరవ వేతనం రూ.7వేలకు, ధూప దీపాల కోసం రూ.3 వేలు పెంచుతూ ఇటీవల జీవో జారీ చేశారన్నారు. రూ.50 వేలకు పైగా ఆదాయం వచ్చే ఆలయాల్లో దేవస్థానాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ భృతిని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచామన్నారు. నిరుద్యోగ వేదపండితులకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని సంభావన పేరుతో అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్, ఎండీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## పి ఫోర్లో భాగంగా పౌష్టికాహారం పంపిణీ - కర్లపాటి ట్రస్ట్





**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి ఫోర్ లో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద వయోవృద్ధులకు పదివేల రూపాయల విలువైన పౌష్టికాహారాన్ని శ్రీ స్వామి రామానంద సరస్వతి వారి ఆశీస్సులతో గురువారం అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి ఫోర్ కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యం వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల సమన్వయంతో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో దేసు రామచంద్ర సహకరించగా, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధులు రాయపూడి వెంకటేశ్వరావు, చిట్టూరి నరసింహారావు, ట్రస్ట్ సిబ్బంది పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సహకార సంఘ రిలే నిరాహార దీక్షలకు సిఐటీయు నాయకుల సంఘీభావం



**మోపిదేవి,కలంకౌంటర్ :** ప్రాథమిక సహకార సంఘాల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మోపిదేవి కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి సంఘీభావంగా కార్మిక సంఘ నాయకులు శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శీలం నారాయణ మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ను అమలుపరిచి డి ఎల్ ఎస్ ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు అనుమతించాలని డిమాండ్ చేశారు 2019 తర్వాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకొని సమస్యలు అతి త్వరగా పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్రంలోని ప్రజా సంఘాలను అన్నిటిని కలుపుకొని అమరావతిలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని దానికి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్ర రావు రైతు సంఘకృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి యద్దనపూడి మధు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ కరీముల్లా మోపిదేవి మండల సిఐటియు కన్వీనర్ సిరివెళ్ల రాజశేఖర్ సిఐటియు మండల నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు మరియు మోపిదేవి మండల సహకార సంఘ ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## అమరా ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఇంటూరి కి పాలాభిషేకం



**గుడ్లూరు, కలంకౌంటర్ :** గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి వాణిజ్య భాగం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో గుడ్లూరు నందు గురువారం సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరా మాల్యాద్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కొలువై ఉన్న పెనుగొండ పెనుగొండను వాసవి పెనుగొండ గా మార్చిన నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపేంతవరకు కృషిచేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పెంట కొండయ్య శెట్టి,సుబ్బారావు, మండల మహిళా అధ్యక్షురాలు జొన్నగడ్డ రమణమ్మ, దామా వెంకటేశ్వర్లు,ఉన్నశీ వెంకటేశ్వర్లు,శివ,ఎయిర్టెల్ రాజా,మద్దసాని కృష్ణ, ఆర్కె రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు

## హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జున రావుకు ఘన వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)



తక్కువ సమయంలోనే ఎక్కువ కేసులను పరిష్కరించి తమ సమర్థతను చాటుకున్నారని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు. అంతేగాక ఉద్యోగ నిర్వహణలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా అత్యంత సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ మల్లికార్జున రావు అందరికీ ఆదర్శనీయంగా నిలిచారన్నారు. పదవీ విరమణ అనంతరం జస్టిస్ మల్లికార్జున రావు శేష జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని కోరుకుంటున్నా మని హై కోర్టు ప్రధాన న్యాయమర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆకాంక్షంచారు. జస్టిస్ మల్లికార్జునరావు మాట్లాడుతూ తన ఉద్యోగ నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన విద్యార్థి దశ నుండి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ప్రతి దశలోనూ ఉత్తమ సలహాలు అందించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. న్యాయమూర్తిగా రాగ ద్వేషాలకు అతీతంగా ఉద్యోగ నిర్వహణ చేయాలని జడ్జి ట్రైనింగ్ సమయంలోనే నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తనది వ్యవసాయాధారిత కుటుం బం అయినా ఒక న్యాయవాదిగా,న్యాయమూర్తిగా సేవలను అందించ డంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అడిషినల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ యాక్టింగ్ ప్రసిడెంట్ కేవీ రఘువీర్ లు జస్టిస్ మల్లికార్జునరావుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు జస్టిస్ మల్లికార్జున రావుకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్ జనరల్, రిజిస్ట్రార్లు,బార్ కౌన్సిల్,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర కు శుభాకాంక్షలు తెలిపిన పోకూరి రాంబాబు



**కందుకూరు,కలంకౌంటర్ :** ఒంగోలు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించబడిన కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని గురువారం కనిగిరి వారి నివాసంలో విద్య మౌలిక వసతుల డైరెక్టర్ పోకూరి రాంబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్య మౌలిక వసతుల డైరెక్టర్ గా నియమించబడ్డానని తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర రాంబాబు కు శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న కొన్ని పనుల గురించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి చర్చించారు.

## వామ్ రాష్ట్ర లో జిల్లాలో పదవుల పొందిన వారిని ఘనంగా సన్మానించిన దేవకి





**కనిగిరి,కలంకౌంటర్ :** కనిగిరి పట్టణంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ లో రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో పదవులు పొందిన వారిని గురువారం వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం పాలకమండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ ఆర్యవైశ్యులకు సమాజానికి సేవలందించడంలో ముందుండాలని కోరారు. పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేవకి వెంకటేశ్వర్లు రాచపూటి వెంకటేశ్వర్లు,కొలిపాకల రమేష్, గోనుగుంట అనిల్ కుమార్,చక్కా బసవయ్య రాచర్ల నరేష్, పైడిమర్రి సుబ్బయ్య, పోలవాది జగదీష్, తాళ్లూరి చెంగలయ్య, అన్నా రంగనాయకులు, పాలవాది జయరాం చంద్ర, వెలుగూరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో విహార యాత్రలకు, స్వగ్రామాలకు వెళుతున్నారా!

● పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై నిరంతర నిఘా - జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



**బాపట్ల,కలంకౌంటర్ :** సంక్రాంతి సెలవుల సందర్భంగా తాత్కాలికంగా ఇళ్లకు తాళాలు వేసి విహార యాత్రలు, తీర్థయాత్రలు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ముందస్తుగా సమాచారం ఇచ్చి వెళ్లాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ జిల్లా ప్రజలకు సూచించారు. సంక్రాంతి సెలవులను ఆసరాగా చేసుకొని తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని గురువారం విజ్ఞప్తి చేశారు. సెలవుల సమయంలో ఇంటికి తాళాలు వేసి వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే, ఆ ఇంటిపై నిరంతర పోలీసు నిఘా ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామని తెలిపారు. సాధారణంగా దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. విహార యాత్రలకు వెళ్లే సమయంలో ఇంట్లో ఉన్న నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షతమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటిని గమనిస్తూ ఉండాలని పొరుగువారికి ముందుగానే తెలియజేయాలని, ఎప్పటికప్పుడు వారికి ఫోన్ చేసి ఇంటి పరిస్థితి గురించి తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. వీలైనంత వరకు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటిని మొబైల్ ఫోన్‌లకు అనుసంధానం చేసి ఫుటేజ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఇంటి పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ఇంటి లోపల, బయట రాత్రి వేళల్లో లైట్లు వెలిగించి ఉంచాలని సూచించారు. దాని ద్వారా ఇంట్లో వ్యక్తులు ఉన్నారనే భావన కలిగి దొంగలు దొంగతనాలకు పాల్పడకుండా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సంక్రాంతి కాలంలో చోరీలు జరగకుండా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, సెలవుల సందర్భంగా విహార యాత్రలకు, బంధువుల గ్రామాలకు లేదా ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. తెలియని ప్రదేశాల్లో ఉన్న కాలువలు, వాగులు, నదులు, చెరువులు, సముద్ర తీర ప్రాంతాల్లో నీటిలోకి దిగడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా యువత సరదా కోసం పరిచయం లేని ప్రదేశాల్లో ఈతకు వెళితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిల్లలు సముద్రాలు, నదులు, కాలువలు వంటి నీటి ప్రదేశాల్లో ఈతకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే, తప్పనిసరిగా సురక్షతమైన ప్రదేశాల్లోనే తల్లిదండ్రులు లేదా పెద్దల సంరక్షణలో వెళ్లే విధంగా చూసుకోవాలని సూచించారు. జలవనరుల వద్దకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఒక్క క్షణం ఏమరపాటు కూడా తీవ్ర విషాదానికి దారితీయవచ్చునని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలు, నదులు మరియు ప్రజలు ఎక్కువగా ఈతకు వెళ్లే ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న గృహాల వివరాలను సేకరించి, రాత్రి గస్తీ తిరిగే సిబ్బందికి ఆ సమాచారాన్ని అందజేయాలని సూచించారు. గస్తీ సిబ్బంది సదరు గృహాలను తరచుగా సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి గస్తీ సమయంలో పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరగాలని, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి వ్యక్తిని క్షణ్ణంగా తనిఖీ చేసి విచారించాలని తెలిపారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలను స్కాన్ చేయాలని, ఎవరైనా నేరాలకు పాల్పడినట్టు రికార్డుల్లో తేలితే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయాలని సూచించారు. దీనివల్ల నేరస్తులను సులభంగా గుర్తించి దొంగతనాలను సమర్థవంతంగా నివారించవచ్చునని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.

## ఐ వి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వెంట్రప్రగడ వీరాంజనేయులు



**విజయవాడ,కలంకౌంటర్ :** ఐ వి ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వెంట్రప్రగడ వీరాంజనేయులు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు ప్రకటించారు. వెంట్రప్రగడ నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంట్రప్రగడ వీరాంజనేయులు మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్యుల మీద.. దాడులు పెరిగాయి

- ఆర్యవైశ్య సంఘాలు చంద్రబాబుకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు
- ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రభుత్వ నిధులతో కట్టాలి - మాజీ మంత్రి వెలంపల్లి






**సత్తెనపల్లి,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో గల తళ్ళం సతీష్ నివాసం నందు గురువారం సత్తెనపల్లి ప్రాంత ఆర్యవైశ్య ప్రముఖులతో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పాల్గొన్న సత్తెనపల్లి ప్రాంత ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలల పూర్తయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వ్యాపారాలన్నీ పూర్తిగా తగ్గిపోయాయన్నారు. ఏ వ్యాపారం కూడా జరిగే పరిస్థితి లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోవిడ్ సమయంలో కూడా ప్రతి సంవత్సరం సంక్షమ పథకాల ద్వారా సుమారు 40 నుంచి 50 వేల కోట్లు రూపాయలు ప్రజలకి అందాయన్నారు. వ్యాపారాలు అభివృద్ధి చెందినాయన్నారు. ప్రతి ఒక్కళ్ళు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తిగా సంక్షమ పథకాల అమలు గందరగోళం అయిపోయిందన్నారు. దాదాపు 3 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి ప్రజలకి సంక్షమ పథకాలు అందకుండా కనీసం అభివృద్ధి అనేది కనపడని పరిస్థితిలో ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ చూసుకున్నా అమరావతి అని చెప్తున్నారు కానీ అమరావతిలో ప్రతిరోజూ కూడా రైతులు ఇదివరకు మాకు రాజధాని కావాలన్న రైతులు ఈరోజు ఎంత వ్యతిరేకంగా మాట్లాడుతున్నారో సోషల్ మీడియా ద్వారా వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలందరూ చూస్తున్నారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్యుల మీద దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే విజయవాడలో ఒ ప్రేమోన్మాది ఒక ఆర్యవైశ్య సోదరుడైన శ్రీ రామ్ ప్రసాద్ ను నడి రోడ్డు పై హతమార్చారన్నారు, శ్రీ రామ్ ప్రసాద్ విజయవాడ లో నిర్వహించే చిల్లరకొట్టు మూసుకొని తన పాపతో ఇంటికి వస్తుంటే ఆ ప్రేమోన్మాది వెనకాల బండి మీద వెంబడించి బండి ఆపి శ్రీరామ్ ప్రసాద్ హతమార్చారన్నారు. ఈరోజు వరకు కూడా ఆ ఘటన పై అతీగతీ లేదని, కనీసం ఆ కుటుంబాన్ని ఈ కూటమి ప్రభుత్వం ఆదుకున పరిస్థితి లేదన్నారు. ఎందుకంటే కుటుంబ యజమాని చనిపోయాడు. కనీసం ఈ కూటమి ప్రభుత్వం స్పందించి ఏదైనా ఆర్థిక సహాయం చేస్తదనుకున్న పరిస్థితి కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇటీవల పొదిలి గాని, దర్శి గాని, అదేవిధంగా పిడుగురాళ్ల గాని, ఎక్కడ చూసినా ఆర్య వైస్యుల పై దాడులు వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. పొదిలిలో గనుక చుస్తే ఒక ఆర్యవైశ్య సోదరుడు అవినాష్ రోడ్డు మీద లారీ అపాడని చెప్పి అమానుషంగా ఎస్.ఐ అవినాష్ ని స్టేషన్ కి తీసుకెళ్లి అమానుషంగా కొట్టడం. అతను దెబ్బలు తగిలి గవర్నమెంట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ కి వెళ్తే మళ్ళీ నువ్వు గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి నా మీద కంప్లైంట్ చేస్తావా అని చెప్పి మళ్ళీ స్టేషన్ పిలిపించి కొట్టడం. ఇదెంటి అని అడిగినందుకు తన తండ్రి కోటేశ్వరరావుని కూడా కొట్టడం జరిగింది. అప్పుడు పొదిలి నియోజకవర్గం పొదిలి టౌన్ అంతా కూడా బంద్ చేస్తే చంద్రబాబు సైతం కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశాడన్నారు. అయ్యో అని చెప్పి బాధపడ్డాడు తప్ప చర్యలు ఏమి లేవన్నారు. కనీసం ఆ ఎస్.ఐ ని వి.ఆర్ లో పంపించి చేతులు దులుపుకున్నాడు తప్ప, ఎస్.ఐ మీద ఎందుకు క్రిమినల్ కేసు కట్టలేదని ప్రశ్నించారు. ఒక వ్యక్తిని రక్తం వచ్చేటట్టు కొడితే ఎందుకు అతని మీద ఇప్పటివరకు క్రిమినల్ చర్యలు తీసుకోలేదన్నారు. అతన్ని సస్పెండ్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేవలం కంటితుడుపు చర్య ద్వారా ఏదో వి.ఆర్ అని చెప్పి కొద్ది రోజులు పక్కన పెడితే సరిపోతుందా అన్ని అన్నారు. దర్శి మండలంలో చూసుకుంటే గనుక సత్యనారాయణ అని చెప్పి రేషన్ డీలర్. అతన్ని ప్రభుత్వం ఏర్పడ్డాక వేధిస్తున్నారన్నారు. చాలా మంది రేషన్ డీలర్లు కావచ్చు, చిరువ్యాపారులు కావచ్చు, వ్యాపారస్తులు కావచ్చు ఆర్యవైశ్యులు ఉంటారన్నారు. వాళ్ళు ఏ ప్రభుత్వం వచ్చినా గాని వ్యాపారం వాళ్ళ స్థాయిలో చేసుకుంటారన్నారు. మా ప్రభుత్వం వచ్చింది కదా నీ రేషన్ స్టోర్ మాకు అప్పచెప్పాలి అని చెప్పి బలవంతంగా అక్కడ ఉన్న తెలుగుదేశం నాయకులు అతన్ని గొడవ చేస్తే అతను కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నాడన్నారు కానీ అతన్ని కిడ్నాప్ కూడా చేశారన్నారు, అతను తన ప్రాణాలను కాపాడుకోవడానికి గుడిలోకి వెళ్లి తలదాచుకుంటే అతని మీదే తప్పుడు కేసులు పెట్టి... ఇబ్బందులకు గురి చేశారన్నారు. పిడుగురాళ్ల చూసుకుంటే గనుక జ్యోతిది చాల దారుణమైన విషయమన్నారు. వాళ్ళకేమైనా ఆర్థిక లావాదేవీలు ఉంటే ఇబ్బందులు ఉంటే అవన్నీ కూడా వాళ్ళు ఏదైనా కోర్టుల ద్వారా వాటిని పరిష్కరించుకోవచ్చు కానీ సివిల్ వ్యవహారంలో కూడా పోలీసులు జొరపడి ఒక మహిళను సాయంత్రం 7:30 కి స్టేషన్ కి పిలిపించి రాత్రి ఒంటిగంట వరకు కూడా స్టేషన్ లో ఎటువంటి మహిళా కానిస్టేబుల్స్ లేకుండా ఆ టైం వరకు ఉంచుకునే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారన్నారు. కేవలం ఆర్యవైశ్యులని చెప్పి చులకన మీ అందరికీ అన్నారు. వీళ్ళేం మాట్లాడరులే, వీళ్ళు మనం చెప్తే భయపడతారు అని చెప్పి అనుకునే భావనలో ఈ కూటమి ప్రభుత్వం కనబడుతుందన్నారు. కానీ అర్థం కాని విషయం ఏంటంటే కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు ఏ విధంగా మంచిగా ఉంటారో వాళ్ళను ఇబ్బందిపెడితే ఎదురు తిరిగితే కూడా అదే విధంగా తిరగబడతారన్నారు. దాంట్లో ఎటువంటి సందేహం ఉండదన్నారు. ఈ రాష్ట్రం ఏర్పడింది అంటే పొట్టి శ్రీరాములు వల్ల ఏర్పడిందన్నారు, ఆయన ఆర్యవైశ్యుడేనన్నారు . ఆయన ప్రాణాలు సైతం త్యాగం చేశారన్నారు. అటువంటి త్యాగం చేసే కెపాసిటీ ఆర్యవైశ్యులకు ఉంటుందన్నారు. అటువంటి ఆర్యవైశ్యులని చిన్నగా చూడటం, ఆర్యవైశ్యులంటే బెదిరిస్తే భయపడతారు అని చెప్పి అనుకోవడం, ఇబ్బంది పెడతాము వాళ్ళ దగ్గర దోచుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండదని కూటమి ప్రభుత్వానికి సూటిగా హెచ్చరిస్తున్నామన్నారు. ఇకనైనా గాని మీరు ఈ దాడులు గనుక ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆర్యవైశ్యలంతా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఆర్యవైశ్య సంఘాలన్నీ కూడా కూటమి ప్రభుత్వానికి తొత్తుల్లాగా పని చేస్తున్నాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ కావచ్చు, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య సంఘం కావచ్చు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కావచ్చు వీళ్ళందరూ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు?. ఇంతమంది వైశ్యులు ఇబ్బంది పడుతుంటే బయటికి వచ్చి మాట్లాడే పరిస్థితి లేదా అని ప్రశ్నించారు?. మీరు చంద్రబాబుకు తొత్తుల్లాగా పనిచేయడానికి మీ సంఘాలు పెట్టుకుంది అని దుయ్యబట్టారు?. మీకు ఆ సంఘాలలో పనిచేయడం చేతకాకపోతే దిగిపోండని హితవుపలికారు. పార్టీలకు సంఘాలు తాకట్టు పెట్టేసి ఆర్యవైశ్యుల పరువుకు భంగం కలిగించిందన్నారు ఇంతమంది ఆర్యవైస్యులు ఇబ్బంది పడుతున్నా గాని ఎక్కడా పట్టించుకోకపోవడం అనేది ఆర్యవైశ్య మహాసభకు కానియ్యండి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు కానియ్యండి, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య సంఘం కానియ్యండి ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వానికి తొత్తుల్లాగా పని చేస్తున్నాయన్నారు. ఇంతమంది ఆర్యవైశ్యులకు ఇబ్బంది పడుతుంటే ఏ ఒక్క సంఘమైనా వెళ్లి పలకరించిందా ఎవరినైనా గాని అని ప్రశ్నించారు?. అంటే మీరు చంద్రబాబుకు తొత్తులా పని చేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ఆర్యవైస్యుల కోసం పని చేయని ఏ సంఘాన్ని అయినా సరే ఉపేక్షంచే పని లేదన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కడ ఇబ్బంది పడ్డా అన్ని సంఘాలు ఏకం కావాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. ఆర్యవైశ్యుల మీద దాడులు ఆపకపోతే మాత్రం ఒక ఆర్యవైశ్య వ్యక్తిగా కావచ్చు, వై.ఎస్.ఆర్.సి.పి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కావచ్చు మేమందరం కూడా గళం విప్పుతామని హెచ్చరించారు. ఆర్యవైస్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నా కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఉద్యమం చేస్తామని దాంట్లో ఎటువంటి సందేహం లేదన్నారు. పొట్టి శ్రీరాములు మీద ప్రేమ ఉందని, అమరావతిలో 58 అడుగుల విగ్రహం పెడతామానడం సంతోషమేనన్నారు, పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు మళ్ళీ ఆర్యవైశ్యుల దగ్గర చందాలు వసూలు చేయాలా అని ప్రశ్నించారు? ఎన్టీ రామారావు విగ్రహం సుమారు 200 నుంచి 300 అడుగులు విగ్రహం ఏర్పాటుకు డిపిఆర్ తయారు చేయడానికే 11 కోట్లు ఇచ్చినప్పుడు, ఈ పొట్టి శ్రీరాములు విగ్రహం రాష్ట్ర ప్రభుత్వం పెట్టలేదా అని ప్రశ్నించారు?. మీరు చెప్పినా చెప్పకపోయినా మహాత్మా గాంధీ విగ్రహాలు కానీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు గాని అందరూ అనేక చోట్ల పెడుతూనే ఉంటారన్నారు. ప్రతి వీధిలో కూడా రెండు విగ్రహాలు ఉంటాయన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఏదో మేము రాజధానిలో స్థలం ఇచ్చామని షో చేయడం సబబు కాదన్నారు, ఆ స్థలానికి కూడా ఎక్కడా జీవో ఇవ్వలేదన్నారు. ఆ స్థలం మీద కూడా ఎక్కడా హక్కులు లేవు, దాంట్లో విగ్రహం పెట్టుకోవడానికి మాత్రమే అనుమతి ఇచ్చారన్నారు. దానికేమో రోడ్డు మీదకు వెళ్ళిపోయి అంగుళానికి 5000 అని చెప్పి అడుగుకి 5 లక్షలు అని చెప్పి ఆర్యవైశ్యుల దగ్గరే డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుల కోసమే కాక తెలుగు ప్రజలందరూ కలిసి ఉండాలని చెప్పి ఆయన ప్రాణాల సైతం అర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. ప్రతి ఊర్లో మీటింగ్ పెట్టడం, మేము అక్కడ శ్రీరాములు విగ్రహం పెడుతున్నాము మీరు డబ్బులు ఇవ్వాలని చెప్పి వ్యాపారస్తులందరినీ ఒత్తిడి చేయడం అనేది చాలా బాధాకరమైన విషయమన్నారు. దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకించి కండిస్తున్నామన్నారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల వ్యాపారాలకు సహకరించాలని డిమాండ్ చేసారు. ఆర్యవైశ్యులంటే చులకన భావం వీళ్ళందరికీ కూడా, ఆ చులకన భావం కొద్ది రోజుల్లోనే పోతుందన్నారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి మునిసిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి సాంబశివరావు, 24వ వార్డ్ కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్, వైసిపి రాష్ట్ర మునిసిపల్ వింగ్ చైర్మన్ రేపాల శ్రీనివాస్ రావు, ఆర్య వైశ్య ప్రముఖులు కొత్త లక్ష్మయ్య, కొత్తూరు విశ్వేశ్వరరావు, చిల్లం చెర్ల కళ్యాణ్ కుకూట్ల శ్రీనివాస్, కుకూట్ల రాధా కృష్ణ , భవిరిశెట్టి రవి, తాడువాయి ప్రతాప్, దేవతి శివప్రసాద్, పసుమర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టులసంక్షమ సంఘం



**సత్తెనపల్లి,కలంకౌంటర్ :** ధనుర్మాస పర్వదినాలని పురస్కరించుకొని సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం పట్టణానికి విచ్చేసిన మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్. స్వామి దర్శనానంతరం పల్నాడు జిల్లా టీం వారిని కలిసి సంఘం గురించి వారికి తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రవికుమార్ కి నూతన పాలక వర్గానికి ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు నా నుండి ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా అన్ని విషయాల్లో నేను సంఘనికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి వెల్లంపల్లి ని కలిసిన వారిలో పలనాడు జిల్లా టీం నుండి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ దివ్వేల సతీష్ జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్ ఆదిత్య పల్నాడు జిల్లా ప్రతినిధులు టి. శ్రీనివాస్ సిహెచ్. కళ్యాణ్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఉన్నారు.

## ఉన్నత పాఠశాలల్లో ఎస్టీయూ స్టడీ మెటీరియల్ పంపిణీ



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు రాష్ట్ర శాఖ రూపొందించిన పదో తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్ బుల్లెట్ కీ పాయింట్స్ పుస్తకంను కర్లపాలెం హైస్కూల్ లో ఉపాధ్యాయురాలు ఎమ్. వీర జ్యోతి ఆర్థిక సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు టి. విజయశ్రీ మరియు పెదగొల్లపాలెం హైస్కూల్ లో ఉపాధ్యాయురాలు ఎస్.కె. ఆదంబీ ఆర్థిక సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు పి.సుభాషిణి ఆవిష్కరించారు. అనంతరం ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకి సులభతరంగా అర్థమయ్యేలా బుల్లెట్ కీ పాయింట్స్ పుస్తక రూపంలో తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగిస్తుందని అన్నారు.పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్టియు రూపొందించిన మెటీరియల్ నుంచి 70 నుంచి 80 శాతం మార్కులు వచ్చాయని ఈసారి ఇంకా మెరుగ్గా 100% మార్కులు వచ్చే విధంగా మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ ఎన్. బి. సుభాని, కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శిలు వై.గుదేరంకయ్య, ఓ. శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి బి. సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యాయులు బత్తుల సుబ్బారావు, జమీర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, రాజేష్, పోలీస్ రావు, విమలమ్మ, ప్రసన్న లక్ష్మి ఎస్.ఉదయ్ కుమార్, ఫ్రాన్సిస్, రాజేష్, శ్రీనివాసరావు, రాహుల్ దత్తు, బాపూజీ రెడ్డి, భవాని దేవి, సుబ్బారెడ్డి, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారిగా నాగార్జున బాధ్యతల స్వీకరణ



**బాపట్ల (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా మలేరియా అధికారిగా నాగార్జున అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణకు ముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యల సాధనలో నిబద్ధతతో పనిచేస్తూ మలేరియా, డెంగీ వంటి వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి నాగార్జున మాట్లాడుతూ, అధికారుల సమన్వయం, ఉద్యోగుల ఐక్యతతో ప్రభుత్వ నిర్దేశాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలో మలేరియా, డెంగీ, చికెన్ గునియా, బోదకాలు వంటి కీటకజనిత వ్యాధుల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో ప్రభావవంతమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజారోగ్య రంగంలో అనుభవం కలిగిన అధికారి గా గుర్తింపు పొందిన నాగార్జున నాయకత్వంలో జిల్లాలో వ్యాధి నియంత్రణ చర్యలు మరింత బలోపేతం కానున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ యూనిట్ అధికారులు, మలేరియా శాఖ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఎమ్మెల్యే కాగిత



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** గత కొద్ది రోజులుగా తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రిలే నిరాహార దీక్ష చేస్తున్న పిఏసిఎస్ ఎంప్లాయిస్ సమస్యలపై పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం పిఏసిఎస్ ఎంప్లాయిస్ దీర్ఘకాలిగా సమస్యల పరిష్కారం కోసం పెడన నియోజకవర్గంలో గల కేడీసీసీ బ్యాంక్ బంటుమిల్లి బ్రాంచ్ పరిధిలో ఉన్న 7 పిఏసిఎస్ సీఈఓ లు మరియు సిబ్బంది. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ని నాగేశ్వరావుపేటలోని ఆయన స్వ గృహంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులు మరియు నాయకులతో మాట్లాడారు సమస్యల పరిష్కారం కోసం మీ వెంటే ఉన్నాం అని కాగిత కృష్ణ ప్రసాద్ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు..

## యువత నిర్దిష్ట లక్ష్యలను నిర్దేశించుకొని, వాటిని చేరుకోవాలి - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్








**విజయనగరం,కలంకౌంటర్ :** శ్రీ చైతన్య డిగ్రీ ,పీజి కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో జనవరి 8న నిర్వహించిన 5కే వాకథన్ మరియు గంజాయిపై అవగాహన కార్యక్రమానికి విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ఉ యువత దేశానికి వెన్నుముక అని, వారు చెడు మార్గం వైపు వెళ్ళకుండా నిర్దిష్ట లక్ష్యలను నిర్దేశించుకొని, వాటిని చేరుకొని తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడకు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి కొన్ని ముఖ్య విషయాల గురించి వివరించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను ముఖ్యంగా మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లల పై డ్రగ్స్ కేసు నమో దయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోనులు చేస్తే సమాచారాన్ని డయల్ 100/112 లేదా 1930కు అందించాలన్నారు. పోలీసులు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి మీకు సహాయపడతారని అన్నారు. అదే విధంగా జిల్లాలో గత సంవత్సరం సుమారు 250మంది రోడ్డు ప్రమాదాలలో మరణించారని, అందులో ఎక్కువ మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన చనిపోయారని తెలిపుతూ, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కలిపించి, వాహనాలపై వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ పొందాలని, మీ ప్రాంతంలో ఉండే పెద్దలు, తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్తే జైలుకు పోవడం తప్పదని, జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా గంజాయి వాడుతున్నట్టుగాని, అమ్ముతున్నట్టుగాని, తరలిస్తున్నట్టుగాని తెలిస్తే సమాచారాన్ని డయల్ 100/112 లేదా 1972కు అందించాలన్నారు. విజయనగరం పట్టణంలో సుమారు 25మంది పోలీసు సిబ్బందిని స్పెషల్ టీమ్స్ గా ఏర్పాటు చేసి గంజాయి వాడకం, తరలించడం, అమ్మటం పై నిఘా పెడుతున్నామన్నారు. ప్రతి మహిళ ఫోనులో శక్తి యాప్ ఉండాలని, శక్తి యాప్ ఉంటే ఆపద సమయంలో పోలీసుల సహాయం వెంటనే పొందవచ్చునని అన్నారు. విద్యార్థులకు మహిళా చట్టాలు మరియు పోక్సో చట్టం వాటి శిక్షల గురించి జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కళాశాల టి షర్టు ను ఆవిష్కరించారు. తదుపరి జిల్లా ఎస్పీ బాలాజీనగర్ నుండి 5కే వాకథన్ ను జండా ఊపి ప్రారంభించి విద్యార్థులతో కలిసి వాకథన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా సీనియర్ జనసేన నాయకుడు అవనాపు విక్రం, శ్రీ చైతన్య కళాశాల చైర్మన్ ఎ.ఎన్.ఎం.రాజు, సెక్రటరీ కరెస్పాండెంట్ ఎ.కిరణ్ కుమార్ రాజు, ప్రిన్సిపాల్ పి.బి.బి.ఎల్.ఎన్.రాజు , కళాశాల విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాలండర్ ఆవిష్కరించిన వై ఎస్ జగన్



**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైయస్ఆర్టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ కె జంషీద్, ట్రెజరర్ ఎస్.ప్రేమ్ సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సికె.వెంకట్‌నాథ్ రెడ్డి, బాపట్ల, కృష్ణా జిల్లాల అధ్యక్షులు బి. సురేష్, ఎం.వి.మహంకాళీ రావు, జి. వెంకటేశ్వర రెడ్డి తదితరులు.

# శాస్త్రోక్తతం గా జగన్నాధుడికి సేవలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జగన్నాధపురంలోని జగన్నాధ స్వామిదేవాలయంలో స్వామివారి మూలనా మాన్ని జపిస్తూ సుదర్శన హెూమం ,లక్షతులసిపూజ చైర్మన్ గంపల దుర్గాభవాని కృష్ణ దంపతులచేత వేద పండితులు నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు భక్తులు ఆలయఅర్చకుల సమక్షంలో అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణలతో భక్తజన కోటి శరణు ఘోషలతో సనాతన ధర్మాన్ని హైందవ సంస్కృతిని ఆచరిస్తూ ఆగమ శాస్త్రం ప్రకారం హెూమాలు,లక్ష తులసీదళ పూజలు నిర్వహించారు. జగన్నాధ స్వామి సేవలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం అర్చకులు భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి వేణు,గంపల కృష్ణ, మాదిరెడ్డి అంజిబాబు, మాదిరెడ్డి బాబా ట్రస్ట్ సభ్యులు బట్రాజు మహాలక్ష్మ, సత్యవాణి, సత్య కుమారి, సత్యనారాయణ, ఫణీంద్ర, అగస్తీశ్వరరావు, మిధున వ్యాస్ భక్తులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 2.0 కార్యక్రమాలలో ఎమ్మెల్యే కాగిత



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** పెడన నియోజకవర్గం, బంటుమిల్లిలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి మండలంలో గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి పంచాయితీ సుంకరపాలెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గ్రాంట్ క్రింద రూ 80.00 లక్షల నిధులతో సుంకరపాలెం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణము అలాగే బంటుమిల్లి గ్రామంలో 15వ ఫైనాన్స్ కమిషన్ క్రింద మంజూరైన రూ36.00 లక్షల నిధులతో విలేజ్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమాలలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా జరిగిన ఆయా గ్రామాల్లోని సభలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వంలో అభివృద్ధి లక్ష్యంగా పాలన జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా పాలన ఉంటోందని పేర్కొన్నారు అలాగే పెడన నియోజకవర్గం లో గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అంగన్వాడి భవనాలను హట్కోలో పెట్టి పూర్తిచేయడం జరుగుతుందన్నారు . ప్రజల ఆశీస్సులు కూటమీ ప్రభుత్వంపై ఉండాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు బలోపేతం కావడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం, పారిశుధ్య అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.పల్లెల అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షమమే ప్రధాన ధ్యేయంగా పెడన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానాని కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# చక్కా కేశవను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షమ సంఘం జాయింట్ సెక్రెటరీగా నియమితులైనందుకు డాక్టర్ చక్కా వెంకట కేశవరావుని ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించినారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కేశవ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం చిన్న అల్లూరయ్య(జి సి ఏ), శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట నరసింహశీ, ఆర్యవైశ్య నాయకులు, కోట కిషోర్ బాబు, రవ్వా శ్రీనివాసులు, తటవర్తి శివన్నారాయణ, మురారి శెట్టి స్వామి, దేసు శ్రీనివాసులు, దేసు వెంకటేశ్వర్లు, ఇన్నమూరి శీను, తటవర్తి జానమ్మ, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెండ్ల కృష్ణ, ముక్కాల మయూరి, పేటేటి కృష్ణ, కోట వెంకటేశ్వర్లు(కెసిఆర్) ఇమ్మడి శెట్టి సుధాకర్, చిన్ని శ్రీనివాసులు, మురారిశెట్టి బాలాజీ, సమోసా శివ,కందుకూరు బుల్లి రాజు(రోహిత్) తదితరు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వక కలయిక







**ప. గో. జిల్లా,కలంకౌంటర్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహిళా విభాగం నాయకులు ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు ని కలిసి సన్మానించారు.

# చైర్మన్ గా బొండాడ రాంపండు ఎన్నిక





**ద్వారకా తిరుమల,కలంకౌంటర్ :** ద్వారకాతిరుమల ఆర్యవైశ్యకళ్యాణమండపం నిత్యాన్నదాన సత్రం నకు రాబోవు మూడుసంవత్సరాలకు చైర్మన్ గా బొండాడ రామమోహనరావు (రాంపండు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణ జయప్రదం చేయండి..

### -మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పిలుపు...



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సుదీ-ర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై డిసెంబర్ 9 శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలని న్యాయవాదుల డిమాండ్లను పరిష్కారం చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. గురువారం మచిలీ పట్నంలో లంకి శెట్టి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ 2025 జులై 23 వ తారీఖున దివంగత న్యాయవాదుల సంతాప కార్యక్రమానికి సమయాన్ని మారుస్తూ ఇచ్చిన రాష్ట్ర హైకోర్టు సర్కులర్ 10/25ను రీకాల్ చేయాలని, జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర స్టైపండును ను క్రమం తప్పకుండా ఐదు సంవత్సరాలలోపు ప్రాక్టీస్ ఉన్నవారికి అందజేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోరుతూ శుక్రవారం విధులు బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు బాలాజీ తెలియజేశారు. అర్హులైన నిరుపేద న్యాయవాదులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని బాలాజీ డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు లైబ్రరీ కొనుగోలు నిమిత్తం వడ్డీ లేకుండా మూడు లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేయాలని కూడా బాలాజీ కోరారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న న్యాయవాదులపై దాడిని నియంత్రణ చేసి న్యాయ వాదులకు రక్షణ కల్పించే నిమిత్తం "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టు ను తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలాజీ కోరారు. గ్వాలియర్ మధ్యప్రదేశ్ లో అడ్వకేట్ అనిల్ మిశ్రా మోహిత్ శర్మ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ బార్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు కి స్పందిస్తూ కృష్ణాజిల్లాలోని 11 బార్ అసోసియేషన్ లకు చెందిన 6000 మంది న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి తమ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయవాదులు సమస్యలను పరిష్కరించాలని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి కూడా పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com